**గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ ఎల్. నరసింహా రెడ్డి**

**మరియు**

**గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ చల్లా కోదండరామ్**

**రిట్ అప్పీలు సంఖ్య: 1068/2014**

**తీర్పు:(గౌరవనీయ** న్యాయమూర్తి *శ్రీ.ఎల్.నరసింహ రెడ్డి గారిచే వెలువరించబడినది)*

భారీ స్థాపనలో ఉన్న ఏ .పి.ఎస్.ఆర్.టి.సి. (క్లుప్తముగా కార్పోరేషన్ ) వ్యవస్థలో శ్రామిక ఉద్యోగము దిగువస్థితికి చెందినది . ఈ ఉద్యోగమునకు సంబంధించిన విధులు కఠినమైనవి మరియు శరీర శ్రమతో కూడుకున్నవి . అంతే గాక ,అనారోగ్యకరమైన వాతావరణములో విధిగా పనిచేయవలెను. శ్రామికులు లేక కార్మికులు, జూనియర్ మరియు సీనియర్ మెకానిక్స్ తో కలసి వర్క్ షాపులో మరమ్మత్తులు చేయుటకును ,వర్క్ షాపులోని బస్సులను మరియు రూట్స్ లో తిరుగు వాటిని గాని, పాడైన వాటిని మరమ్మత్తు చేయుటలో సహాయపడవలెను .అట్టి ఉద్యోగములలోని విధుల స్వభావాన్ని పరిగణలోనికి తీసుకొని , అట్టి ఉద్యోగములలో మహిళలు పని చేయకుండా మినహాయింపు ఇవ్వడానికి కార్పోరేషన్ వారు , ప్రభుత్వము వారిని అనుమతి కొరిరి .తేది. 06-02-2003 నాడు రోడ్లు మరియు భవనము విభాగము ద్వారా ప్రభుత్వము వారు అనుమతి ఉత్తర్వులను మంజూరు చేసిరి . దాని ఫలితముగా కార్పోరేషన్ వారు తేది .26-05-2003నాడు ఉత్తర్వులు జారీచేసిరి.

శ్రామిక పదవుల కొరకు జనవరి 2012వ సంవత్సరములో దరఖాస్తులను ఆహ్వానిస్తు కార్పోరేషన్ వారు నోటిఫికేషన్ జారీ చేసింది .మొదటి మరియు రెండవ ప్రతివాదులు శ్రామిక ఉద్యోగము కొరకు దరఖాస్తులు సమర్పించారు.వారి దరఖాస్తులు అందలేదని తెలిసిన తర్వాత, మొదటి మరియు రెండవ ప్రతివాదులు డబ్ల్యు.పి. సంఖ్య.3348/2012ను తగిన ఆదేశములు కొరకు దాఖలు చేసిరి . మరియు పై ప్రతివాదులు దాఖలు చేసిన డబ్ల్యు .పి.ఎం.పి.4186/2012లో తేది . 09/02/2012 నాడు మధ్యంతర ఉత్తర్వులు మంజూరు చేసిరి .అట్టి మధ్యంతర ఉత్తర్వులను అమలు చేయలేదని ఆరోపిస్తూ, మొదటి మరియు రెండవ ప్రతివాదులు సి.సి.243/2012 దాఖలు చేసిరి.

ఏక సభ్య ధర్మాసనము వారు తేది .27/06/2013 నాడు ఒక ఉమ్మడి ఉత్తర్వు ద్వారా రిట్ పిటిషన్ ను ఆమోదిస్తూ కంటెంప్ట్ కేసును మూసివేసిరి . అంటువలన డబ్ల్యు.పి.సంఖ్య.3348/2012లోఇచ్చిన ఉత్తర్వులను , వ్యతిరేకిస్తూ ఈ రిట్ అప్పీలును దాఖలు చేసిరి.

అప్పీలుదారుల తరపు గౌరవనీయ న్యాయవాది శ్రీ కె .వి.సుబ్బారెడ్డి తన వాదనలో శ్రామిక ఉద్యోగమునకు సంబంధించిన విధులు క్లిష్టమైనవనియు , అట్టి పనిలోని పరిస్థితులు కూడా స్త్రీలకు అనుకూలమైనవి కావని పేర్కొనెను .అటువంటి పోస్టులలో మహిళలను నియమించకూడదనే అనుమతి కార్పొరేషన్ వారు మహిళలకు గౌరవం కలిగించే విషయంగా తీసుకొనవలసినదని , కానీ

ఎటువంటి వివక్ష ద్వారా కాదని ఆయన వాదించారు .ఏక సభ్యధర్మాసనము వారు సర్కులర్ లను నోటిఫికేషన్ ను తప్పుగా అన్వయిoచి రిట్ పిటిషన్ ను ఆమోదించిరని అప్పీలుదారు తరపు న్యాయవాది విన్నవించెను.

మరోపైపు శ్రీ ఎస్ .ఎస్. భట్ ప్రతివాదుల తరపు న్యాయవాది , తన వాదనలో , ఎప్పుడైన కార్పోరేషన్ అట్టి ఉద్యోగమునకు స్త్రీలను నియమించుటకు ఇష్టపడనిచో , అట్టి విషయమును ప్రకటనలో తెలుపవలెననియు అది సర్కులర్ యొక్క ముఖ్యోద్ధేశ్యము అనియు పేర్కొనెను . కానీ జనవరి 2012వ సంవత్సరములో జారీ చేసిన ప్రకటనలో అట్టి విషయము గూర్చి పేర్కొనలేదు . కాబట్టి అప్పీలు దారులు స్త్రీలను కూడా పరిగణించాలని , అది వారి బాధ్యత అనియు తెలిపెను . ఏక సభ్య ధర్మాసనము సంబంధిత క్రమబద్ధమైన నిబంధనలు మరియు సర్కులర్స్ లను గమనించిన తర్వాత ఉపశమనమును మంజూరుచేసేనని విన్నవించెను.

కార్పోరేషనులో మెకానిక్స్ యొక్క విధులు అధిక శ్రమతో కూడినవి ,ఇంజన్ల భారమైన భాగములను పైకి లేపుట , పనిముట్లను , చేతితో తాకి ఉపయోగించునపుడు , నూనెతో నిండిన పనిముట్లు మురికిగా ఉండి హాని కలిగించుట జరుగును . ఇంకా , ప్రయాణాలు పూర్తయిన తర్వాత బస్సులు తిరిగి వచ్చిన తరువాత ఎటువంటి సమయములో నైనా విధులను నిర్వర్తించాలి .అట్టి స్వభావము గల విధులను మెకానిక్స్ మరియు ఉప మెకానిక్స్ కు సహాయకులుగా పని చేయువారు నిర్వర్తించుటను గూర్చి ఊహించుట కష్ట మేమీ కాదు .ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని ,

మహిళలను అటువంటి పదవులకు దూరంగా ఉంచడానికి కార్పొరేషన్ వారు ప్రభుత్వ అనుమతి కోరింది.అట్టి అనుమతిని మంజూరు చేస్తూ , ప్రభుత్వము తేది .26-05-2003 నాడు ఒక సర్క్యులర్ ను జారీ చేసింది. సంబంధింత భాగము ఈ క్రింది విధముగా నున్నది :

"సూచనలోని మూడవ సంఖ్యలో చూపబడిన ప్రభుత్వము వారి లేఖలో శ్రామిక, మెకానిక్ మరియు ఛార్జ్మాన్ (ప్రింటింగ్), ఉద్యోగ నియామకముల నుండి స్త్రీలను మినహాయించాలన్న ప్రభుత్వ ఉత్తర్వుల దృష్ట్యా , నియామక అధికారులకు ఇచ్చిన ఆదేశములలో మహిళ అభ్యర్ధలను పైన తెలిపిన ఉద్యోగములలో నేరుగా నియమించరాదని తెలిపిరి . ఇట్టి ఉద్యోగములకు నేరుగా నియామకములు జరుగునని ప్రకటనలు జారీ చేయునపుడు మహిళ అభ్యర్ధులు ఇట్టి ఉద్యోగములకు అర్హులు కారని స్పష్టముగా తెలుపవలెను ."

స్త్రీలకు మినహాయింపునిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను , మరియు జారీ చేసిన సర్క్యులర్ లను చదివినప్పుడు, అట్టి ఉద్యోగములను స్త్రీల కొరకు దాచి పెట్టకుండా , స్త్రీలను మినహాయించిరని ఈ ఉత్తర్వుల ద్వారా, సూచన చేయుచున్నారన్నది ,నిస్సందేహ మైన నిజము .ఏమైనను స్త్రీలను అటువంటి అనారోగ్య వాతావరణము నుండి , బరువు పనుల నుండి దూరముగా ఉంచుటయే దీని ముఖ్యకారణము.స్త్రీలను అట్టి ఉద్యోగములకు అర్హులు కారని సర్క్యులర్ స్పష్టముగా పేర్కొనెను.

ఏక సభ్య ధర్మాసనము వారు , ఉద్యోగ నిబంధనలను సంబంధముగా సవరించలేదని . మరియు అట్టి మినహాయింపు ప్రత్యేకించి రిజర్వేషన్ నుండి మాత్రమేనన్న సంగతిని బట్టి ఎక్కువగా తృప్తిచెందిరి.

నిబంధన చట్టములోని ప్రామాణిక షరతుకాదు . అందువలన అన్ని పరిస్థితులకు వర్తించదు.కార్పోరేషన్ యొక్క విధుల , నిబంధనల వలన మాత్రమే కాక , సర్క్యులర్ల ద్వారా కూడా స్థిర పరచబడినవి.సర్క్యులర్ లో సూచించినట్లుగా , ప్రతివాదులకేసులను పరిగణించకపోవుటకు గల కారణమును వివరించిననూ దానిని సవాలు చేయు దిశగా ఎలాంటి ప్రయత్నము చేయలేదు.సర్క్యులర్ అమలులో ఉండునంత కాలము దానిని నిర్లక్ష్యము చేయలేము .భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 16 ప్రకారము ప్రభుత్వ ఉపాధి విషయంలో సమానత పాటించవలసిన నియమము ఉన్నప్పటికి , దానికి కొన్ని మినహాయింపులు కలవు .ప్రస్తుత కేసులోని మినయింపుకు సాధించవల్సిన

విషయములో దగ్గర సంబంధము కలదు . మరియు అట్టి మినహాయింపు అసమంజసమైనదని చెప్పతగదు. దీనిని విచక్షణాధికారముతో తీసుకున్న చర్యగా భావించరాదు .కాబట్టి ఏకసభ్య ధర్మాసనము వారి అభిప్రాయముతో మేము ఏకీభవించము.

రిట్ పిటిషనులో ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ , రెండవ ప్రతివాది హాజరు కాలేదనియు , మొదటి ప్రతివాది మాత్రమే ఉద్యోగములో చేరినదనియు , ఆమెకు శ్రామిక పోస్టు కాకుండా వేరే పోస్టు ఇచ్చిరని , మా దృష్టికి వచ్చినది.

అందువలన రిట్ అప్పీలు ఆమోదించబడినది మరియు రిట్ పిటిషన్ కొట్టివేయబడెను.మొదటి ప్రతివాదిని వేరొక పోస్టులో నియమించిన విషయమును పరిగణించి రిట్ పిటిషన్ కొట్టివేసిన కారణముతో ఆమెను ఉద్యోగము నుండి తీసివేయకూడదని మేము ఆదేశించడమైనది.ఆమె క్రమబద్ధముగా అట్టి పోస్టులో నియమించబడినట్లుగానే పరిగణించి , అట్టి స్థాయిలో గల తక్కిన వారితో సమానముగా తన ఉద్యోగములో కొనసాగనీయవలెను .ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులేదు.

ఈ అప్పీల్ లో దాఖలు చేసిన ఇతర పిటిషన్లు పరిష్కరించబడతాయి.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**ఎల్. నరసింహ రెడ్డి, న్యాయమూర్తి**

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**చల్లా కోదండరామ్ న్యాయమూర్తి**

తేదీ.18.07.2014